# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం, 28 నవంబర్ 2023 5 పేజీలు


## పోలింగ్‌ను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాము

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్




2 లో

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, పోలీస్ పరిశీలకులు డి.కె. చౌదరితో కలిసి జిల్లాలోని 2 నియోజకవర్గాలలో ఉన్న 92 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో నిర్వహించవలసిన విధులు, పనులపై సూక్ష్మ పరిశీలకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 92 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఈ



నెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 001-సిర్పూర్ నియోజకవర్గంలో 294 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సూక్ష్మ పరిశీలకులు 29వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో రిపోర్టు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సి సి కెమెరాల ఏర్పాట్లపై పర్యవేక్షించాలని, తమ పోలింగ్ కేంద్రం పరిధిలోని సెక్టార్ అధికారితో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతంపై ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని, పోలింగ్ ప్రక్రియ పై ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని, ఈ క్రమంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి



### ...జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**

సార్వత్రిక ఎన్నికలు-2023లో భాగంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన జరుగనున్న కౌంటింగ్ నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరి, డి.సిపి. సుధీర్ రామ్నాథ్ కేకన్తో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ రోజున ఓటింగ్ ప్రక్రియ ముగిసే 48 గంటల ముందు నుండి అమలవుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని, పోలింగ్ ప్రాంతంలో 48 గంటలలో ఎన్నికల పోల్ ముగిసే వ్యవధిలో ప్రచార, ప్రసార సాధనాలలో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలన్నింటినీ




నిషేధించడం జరిగిందని తెలిపారు. మీడియా ప్రతినిధులు పోలింగ్, కౌంటింగ్ రోజులలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల అధికారుల విధులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా సహకరించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి



2 లో



# ఎన్నికల పోలింగ్‌ను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాము

**...జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

**ఆదిలాబాదు బ్యూరో,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :**






అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఆదిలాబాద్ అసెంబ్లీకి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను స్థానిక టీటీడీసీ లో అలాగే బోథ్ అసెంబ్లీ కి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం జూనియర్ కళాశాల మైదానం బోథ్ లో, రిసెప్షన్ కేంద్రంను ఆదిలాబాద్ టీటీడీసీ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం (స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు తీసుకోవలసిన చర్యలపై వివరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బోథ్, ఆదిలాబాద్ రిటర్నింగ్ అధికారులు చాహత్ బాజ్ పాయ్, స్రవంతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందు అన్ని చర్యలుతీసుకోవాలి

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్27,సూర్య మేజర్ న్యూస్**




అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కు కేటాయించిన పరిశీలకులు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.వీడియో సమావేశం అనంతరం మినీ సమావేశం మందిరములో సాధారణ పరిశీలకులు. రవి రంజిత్ కుమార్ విక్రమ్, కే. గోపాల కృష్ణ, వ్యయ పరిశీలకులు శ్రేయస్, లక్ష్మణ్ నింబార్గి లు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్. ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లతో, పోలీస్ , రిటర్నింగ్ అధికారులతో మినీ సమావేశం మందిరములో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనిసూచించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార సమయం నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం (స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు.పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు

**-రామగుండం సిపి రెమా రాజేశ్వరి**

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్27,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు నవంబర్ 28వ సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు.రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు.విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు.ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,న్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఆదిలాబాదు, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 29 , 30 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

## శివాలయాల్లో భక్తుల సందడి

**రామకృష్ణాపూర్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రామకృష్ణాపూర్ పట్టణంలో గల వివిధ శివాలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తుల సందడి కనిపించింది, కార్తీక పౌర్ణమి శుభదినాన శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలను స్థానిక గణేష్ మందిరంలో భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించుకున్నారు, ఇందులో భాగంగా అంబేద్కర్ అంగడి వద్ద గల నూతనంగా నిర్మించుకున్న శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో భక్తుల సందడి అధికంగా కనిపించింది.



సూర్య



# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్.ఎం.ఎస్., ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో భాగంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగించాలని తెలిపారు. అదే విధంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం 72 గంటల వ్యవధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తి స్థాయిలో నిఘా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సోషల్ మీడియాలోని అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

**ముధోల్, 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**



తనపై సోషల్ మీడియాలో వస్తున్న ఆడియో లీక్ అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ముధోల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పవర్ రామారావు ఎటేల్ అన్నారు. అంతేకాకుండా ఓటమి భయంతోనే తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఇటువంటి అసత్య ప్రచారానికి పాల్పడిన వ్యక్తులపై సైబర్ క్రైమ్ పరంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇటువంటి అసత్య ప్రచారాలకు నమ్మకుండా ముధోల్ నియోజకవర్గ ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి

## -రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్27,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023 నేపథ్యంలో జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ వి నాయక్, ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్, పోలీస్ పరిశీలకులు ఆర్.ఇలంగో, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరి, 003- బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, 004- మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, 002-చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తుతో కలిసి ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సమీక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పర్యవేక్షించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 125 శాతంతో 283 బ్యాలెట్ యూనిట్లు, 284 కంట్రోల్ యూనిట్లు, 140 శాతంతో 322 వి.వి ప్యాట్లు కేటాయించడం జరిగిందని, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజవర్గంలో 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 125 శాతంతో 283 బ్యాలెట్ యూనిట్లు, 283 కంట్రోల్ యూనిట్లు, 140 శాతంతో 318 వి.వి ప్యాట్లు కేటాయించడం జరిగిందని, 004-మంచిర్యాల నియోజకవర్గంలో 289 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 125 శాతంతో 727 బ్యాలెట్ యూనిట్లు, 365 కంట్రోల్ యూనిట్లు, 140 శాతంతో 411 వి.వి ప్యాట్లు కేటాయించడం జరిగిందని, కమీషనింగ్ ప్రక్రియ సైతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో బజార్ ఏరియాలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 విడతలలో ఈ.వి.ఎం. యంత్రాలు, అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని, ప్రిసైడింగ్, సహాయ, ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి శిక్షణ



కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అధికారులు, సిబ్బంది, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 10 ఫ్లయింగ్ స్వాడ్, 10 స్టాటిక్ సర్వేయలెన్స్, 4 వీడియో సర్వేయలెన్స్, 3 వీడియో పరిశీలన, 4 సహాయ ఖర్చుల పరిశీలకులు, 3 అకౌంటింగ్ బృందాలు, 1 ఎం.సి.ఎం.సి., 1 కంట్రోల్ రూమ్, 1 జిల్లా ఖర్చుల పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదనపు సిబ్బందితో కలిపి 97 సెక్టార్ అధికారులను నియమించడం తెలిపారు. 2వ ఓటరు నమోదు కార్యక్రమం ప్రకారం జిల్లా మొత్తం ఓటర్లు 6 లక్షల 17 వేల 901 ఉండగా పురుషులు 3 లక్షల 08 వేల 630 మంది, స్త్రీలు 3 లక్షల 9 వేల 229 మంది, ఇతరులు 42 మంది ఉన్నారని, 10 వేల 192 మంది దివ్యాంగ ఓటర్లు, 7 వేల 612 మంది వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ. 29 మంది, 627 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు, 80 సం.లు వయస్సు పైబడిన వయోవృద్ధులకు హెూమ్ ఓటింగ్ కొరకు 003-బెల్లంపల్లి నియోజకవర్గంలో 152, 003-చెన్నూర్ నియోజకవర్గంలో 40, 004-మంచిర్యాల నియోజకవర్గంలో 138 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, అత్యవసర సేవలు అందిస్తున్న వివిధ శాఖలు, ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించబడి విధులు నిర్వహిస్తున్న వారు, భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన పోలింగ్ అథారిటీ పాస్లు పొందనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కు 48 గం.ల వ్యవధి కాలంలో వైన్షాపులు, రాజకీయ పార్టీల ప్రచారాల నిషేధం, ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాల నియంత్రణపై ఎన్నికల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి పట్టిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్‌ల కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## -ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు

**ఆసిఫాబాద్ ప్రతినిది 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ మిశ్రా, దీపక్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, పోలీసు పరిశీలకులు డి.కె. చౌదరి, జిల్లా ఎస్.పి. సురేష్ కుమార్ తో కలిసి ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-అసిఫాబాద్ నియోజకవర్గాలకు ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 4,53,538 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 2,26,844 మంది, స్త్రీలు 2,26,666 మంది, ట్రాన్స్ జెండర్లు 28 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 90 శాతం



మందికి ఓటర్స్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, 73,106 ఓటరు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో 294, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిర్పూర్ నియోజకవర్గానికి 25 శాతం అదనంతో 366 బ్యాలటింగ్ యూనిట్లు, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 25 శాతం అదనంతో 672 బ్యాలెటింగ్ యూనిట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి ఎన్నికల బరిలో 13 మంది, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 17 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, సిర్పూర్ లో 45, ఆసిఫాబాద్ లో 47 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కొరకు 719 మంది ప్రిసైడింగ్ అధికారులు, 719 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1438 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు, 94 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులు, 80 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు 98 మందిని గుర్తించి హెూం ఓటింగ్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన జరగనున్న కౌంటింగ్ కొరకు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారును గ్యారేజ్‌కి పంపే సమయం వచ్చింది

## - మంచిర్యాల రోడ్ షోలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా



**మంచిర్యాల రూరల్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**
కెసిఆర్ సర్కార్ ను మార్చి కారును గ్యారేజ్ కి పంపే సమయం వచ్చిందని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం మంచిర్యాల నియోజక వర్గ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో రోడ్ షోలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ రోడ్ షో జిల్లా కేంద్రంలోని శ్రీనివాస టాకీస్ వద్ద ప్రారంభమై ముకరాం చౌరస్తా, అర్చన టెక్ చౌరస్తాలో పూర్తి చేశారు. ఈ సదర్భంగా కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ గత 2014, 2018 లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి కేసీఅర్ సీఎం అయ్యాడని, కాంగ్రెస్, బీఅర్ఎస్ ఒక్కటేనని, ఈ రెండు పార్టీల మధ్య ఒప్పందం ఉందని, కాంగ్రెస్ లో గేలిచిన ఎమ్మెల్యే లు బిఆర్ఎస్ లోకి వెళ్తారని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే కేసీఅర్ ను సీఎం చేస్తారు ఢిల్లీ లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేస్తారని ఆరోపించారు. కానీ జరిగే పరిణామాల దృష్ట్యా కేసీఅర్ సీఎం కాడు, రాహుల్ ప్రదాన మంత్రి కాడు మళ్ళీ మోడీనే ప్రధాన మంత్రి అవుతారని, సెప్టెంబర్ 17 ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుందామని, ఓ.వై.సి కి భయపడి బిఆర్ఎస్, కాంగ్రెస్ సెప్టెంబర్ 17 ను విమోచన దినోత్సవంగా జరపడం లేదని, బీజేపి అధికారం లోకి వస్తె అధికారికంగా జరుపుతామని తెలిపారు. స్థానికుడు, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి, నియోజకవర్గ అభవృద్ధికి తోడ్పడే మంచిర్యాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి రఘునాథ్ ను ప్రజలు ఆదరించి బారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

---

# రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**
రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. సుధర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమ ప్రచారం ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, కుల, మత, ప్రాంత, వర్గ విబేధాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం నిర్వహించరాదని, ఓటర్లను మద్యం, నగదు, కానుకల పంపిణీ ద్వారా ప్రలోభాలకు గురి చేయకూడదని, పోలింగ్కు 48 గంటల ముందుగా ప్రచార కార్యక్రమాలు నిలిపివేయాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎన్నికల అధికారులకు సహకరించాలని, తమ పార్టీ తరుపున వ్యక్తులకు గుర్తింపు కార్డులు అందించాలని, పోలింగ్ కేంద్రానికి సమీపంలో ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎలాంటి ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. 48 గంటల వ్యవధి కాలంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎక్కడా ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని, కమ్యూనిటీ హాల్స్, ఫంక్షన్హాల్స్, అతిథి గృహాలు, ఇతరత్రా ప్రాంతాలలో ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమాలు నిర్వహించకూడదని, ఆఖరి 72 గం.లలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన ఇతర అన్ని ప్రత్యేక బృందాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అధిక మొత్తంలో నగదు తరలింపు, బదిలీలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్, ఇతరులకు ఒక్కొక్క వాహనాన్ని అనుమతించడం జరుగుతుందని, ఒక్క వాహనంలో 5 మందికి మాత్రమే అనుమతి ఉంటుందని, అభ్యర్థికి సంబంధించి వాహనాలు తప్పనిసరిగా అభ్యర్థి మాత్రమే వినియోగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని, 200 మీటర్ల దాటిన తరువాత ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చని, ఒక అభ్యర్థికి సంబంధించి ఇద్దరు మాత్రమే ఉండాలని, ఓటర్లకు అందించే ఓటరు సమాచార స్లిప్పులపై పార్టీలకు సంబంధించి ఎలాంటి గుర్తులు, వివరాలు ఉండకూడదని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకోవాలని తెలిపారు. 72 గం.ల వ్యవధిలో ప్రలోభ పెట్టే అంశాలకు సంబంధించి ఏవైనా లభించినట్లయితే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## బాసర సరస్వతీ దేవస్థానంలో సహిత చండి హెూమము

**బాసర సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా బాసర, శ్రీజ్ఞాన సరస్వతీ దేవస్థానంలో ప్రతీ మాసము పౌర్ణమి రోజున జరిగే మాసపూజ చతుర్వేద సరస్వతీ మంత్ర సహిత చండి హెూమము కార్తీక పౌర్ణమి సోమవారము ఉ.9:00 గంటల నుండి గణపతి పూజ, కలశ స్థాపన, రక్షా బంధనము,మండపరాధన, పుణ్యా:హవచనం, దీక్ష సంకల్పంతో ఆలయ స్థానాచార్యులు ప్రధానార్చకుల ఆధ్వర్యం లో ,వేదపండితులు, పూజరులచే చండి హెూమము నిర్వహించడం జరిగింది.



---

## ఎన్నికల సిబ్బంది కొరకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**
సార్వత్రిక ఎన్నికలు-2023లో భాగంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ కొరకు 002 - చెన్నూర్, 003- బెల్లంపల్లి, 004- మంచిర్యాల నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కొరకు ఆయా అసెంబ్లీ స్థానాలలో పంపిణీ కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో ఎన్నికల సిబ్బందికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎన్నికల సిబ్బంది ఈ నెల 29వ తేదీ ఉదయం 9 గం.లకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని, 30వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికల సిబ్బంది వారి గమ్యస్థానాలకు చేరుకోవడానికి పంపిణీ కేంద్రాల నుండి బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని పంపిణీ కేంద్రానికి చేరుకోవడానికి జన్నారం నుండి ఉదయం 7.30 గం.లకు జన్నారంలోని ఆర్.టి.సి బస్టాండ్ నుండి దండేపల్లి బస్ స్టాప్, ఉత్కూర్ చౌరస్తా, లక్షెట్టిపేట మీదుగా, బెల్లంపల్లి నుండి ఉదయం 7.30 గం.లకు బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం నుండి మందమర్రి పాత బస్టాండ్ మీదుగా, మంచిర్యాల నుండి ఉదయం 8 గం.లకు మంచిర్యాల పట్టణంలోని ఆర్.టి.సి. బస్టాండ్ బస్టాండ్ నుండి సి.సి.సి. ఎక్స్ బస్ స్టాప్, జైపూర్ బస్ స్టాప్, భీమారం బస్ స్టాప్ మీదుగా బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పంపిణీ కేంద్రానికి చేరుకోవడానికి జన్నారం నుండి ఉదయం 7.30 గం.లకు జన్నారం ఆర్.టి.సి. బస్ స్టాండ్ నుండి దండేపల్లి బస్ స్టాప్, ఉత్కూర్ చౌరస్తా, లక్షెట్టిపేట మీదుగా, చెన్నూర్ నుండి ఉదయం 7.30 గం.లకు ఆర్.టి.సి. బస్టాండ్ నుండి భీమారం బస్ స్టాప్, జైపూర్ బస్ స్టాప్, సి.సి.సి. ఎక్స్ రోడ్ బస్ స్టాప్ మీదుగా, మంచిర్యాల నుండి ఉదయం 8 గం.లకు మంచిర్యాల పట్టణంలోని ఆర్.టి.సి. బస్టాండ్ నుండి మందమర్రి మీదుగా బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలోని పంపిణీ కేంద్రానికి చేరుకోవడానికి జన్నారం నుండి ఉదయం 8 గం.లకు జన్నారం ఆర్.టి.సి. బస్ స్టాండ్ నుండి దండేపల్లి బస్ స్టాప్, ఉత్కూర్ చౌరస్తా, లక్షెట్టిపేట మీదుగా, చెన్నూర్ నుండి ఉదయం 8 గం.లకు చెన్నూర్ ఆర్.టి.సి. బస్ స్టాండ్ నుండి భీమారం బస్ స్టాప్, జైపూర్ బస్ స్టాప్, సి.సి.సి. ఎక్స్ రోడ్ బస్ స్టాప్ మీదుగా, బెల్లంపల్లి నుండి ఉదయం 8 గం.లకు బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం నుండి మందమర్రి పాత బస్టాండ్ మీదుగా బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సకాలంలో బయలుదేరడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## బాండ్ పేపర్ రాసిచ్చిన ముధోల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి

**ముధోల్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**
ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బోస్లే నారాయణరావు పటేల్ సోమవారం రోజున బాసర మండల కేంద్రంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయడానికి కృషి చేస్తానని 100 రూపాయల బాండ్ పేపర్ ను మీడియా ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముధోల్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన మీడియా ముందు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గల్లీ లీడర్ల పోకడకు బాల్క సుమన్ కు గండిపడేనా...?

**-అధికార పార్టీ వార్డ్ ఇంఛార్జి లపై తీవ్ర వ్యతిరేకత**

**-బెదిరింపులు, ప్రలోభాలతో నెట్టుకొస్తున్న వైనం**

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

ఎమ్మెల్యే బాల్క సుమన్ కు స్థానిక లీడర్ల వ్యవహార శైలి, వారిపై ప్రజల్లో గల వ్యతిరేకత సుమన్ ఓటు బ్యాంకుకు గండి కొట్టే అవకాశం కలదని నియోజకవర్గ వ్యాప్తంగా గుస గుసలు వినిపిస్తున్నాయి. తన ఐదు సంవత్సరాల పాలనలో చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉరుకులు వేయించానని, తాను చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని భావిస్తున్న తరుణంలో ఆయన వెంబడి ఉండే నేతలే ఆయన ఓటమికి కారణభూతులు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధికార బిఆర్ఎస్ పార్టీ అందరికన్నా ముందే చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే బాల్క సుమన్ను ప్రకటించగా,తనదైన పంథాతో బాల్క సుమన్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు.అట్టి ప్రచారంలో సైతం స్థానిక నేతలు చేతివాటం ప్రదర్శిస్తుండటంతో ఆ ప్రభావం సైతం బాల్క సుమన్ పై పడుతుంది.ప్రచారానికి, సమావేశాలకు తరలివస్తున్న కార్యకర్తలందరికీ డబ్బులు సమంగా పంచకపోగా, అందులో సైతం సగానికి పైగా సొమ్మును కమిషన్లు కొడుతూ, మిగిలిన సొమ్మును కాజేస్తూ, మరికొంతమందికి చిన్న చిన్న కారణాలతో డబ్బులు ఎగవేయడం జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణంలోని మూడో వార్డ్ 32వ పోలింగ్ బూత్ ఎస్పీ టెంపుల్ ఏరియాలో ఇటువంటి గొడవలు అధికంగా జరిగి కొంత మంది నాయకులు, కార్యకర్తలు మనస్తాపానికి లోనై కాంగ్రెస్లో చేరారు.



దీనికి పూర్తి కారణం స్థానికంగా ఉన్న బిఆర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడలు, వారి అధికార దర్పం, అహంకారపూరిత వ్యవహారాలే కారణమని అని కాలనీవాసులు బహిరంగంగా అనుకుంటున్నారు. ఇక్కడి స్థానిక నేతలు పై నుండి వచ్చిన తాయిలాలను ప్రజలకు పంచకపోగా, అందిన కాడికి దండుకొని తమ ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారు. ఇట్టి నగదు వ్యవహారాలలో పార్టీలో చురుగ్గా ఉన్న పార్టీ, యువత, యూనియన్, మహిళ, సోషల్ మీడియాలోని ప్రతి ఒక్క నాయకునికి వాటా సైతం కలదు. దీంతో కాలనీలో 300 మంది ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్నారు. ఇదే వ్యవహారాన్ని, ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గమనించిన పార్టీ సీనియర్ నాయకులు ఇది తగదని వారికి సూచించిన వారినే దూషించడం జరిగింది. ఇదే విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు పెడ చెవిన పెట్టడంతో, వారు చేస్తున్న దానికి అడ్డు అదుపు లేకపోవడంతో ఏరియాలో వారు ఆడింది ఆట, పాడింది పాటగా సాగుతూ పార్టీకి నష్టం చేకూరుస్తుంది. దీంతో పార్టీ సీనియర్ నాయకులు సైతం చేతులు ఎత్తేశారు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత బలపడి అనేకమంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, పెద్ద ఎత్తున సమావేశాలు ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో ఏరియాలో పార్టీ నష్ట నివారణ చర్యలకు పూనుకున్న సదరు నేతలు కొత్త అవతారం ఎత్తి, ప్రజలను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేస్తున్నారు. బాల్క సుమన్ ప్రచారంలో పాల్గొనకపోతే ఎవరికి మహిళా గ్రూపులలో రుణాలు రాకుండా చేస్తామని, సంక్షేమ పథకాలు సైతం అందజేయమని బెదిరించడంతోపాటు బాల్క సుమన్ గెలిస్తే అన్ని పనులు తమ దగ్గరుండి చేయిస్తామని మీ అవసరాలు తీరుస్తామని తదితర ప్రలోభాలకు గురిచేస్తూ, కాలనీవాసులకు విద్యుత్ నివాసాలకు విద్యుత్ కనెక్షన్, నీటి కనెక్షన్ తొలగిస్తామని సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. దీంతో బాల్క సుమన్ అభివృద్ధిపై బిఆర్ఎస్ సంక్షేమంపై నమ్మకం ఉన్న ప్రజలు స్థానిక నేతల ఆగడాలు, అరాచకాలను సహించలేక ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే పరిస్థితి దాదాపు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే బాల్క సుమన్ మిగతా నేతలు దిగువ స్థాయి నేతలు చేస్తున్న ఆగడాలకు కళ్లెం వేసేలా, నష్ట నివారణ చర్యలకు పూనుకోవాలని, లేని పక్షంలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ కు నష్టం జరిగి, బాల్క సుమన్ ఓటమిపాలయ్యే అవకాశాలు సైతం లేక పోలేదని కొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రెండు ఆటోలు ఢీ ఐదుగురికి గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం




**భైంసా,నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

భైంసా మండలంలోని దేగాం గ్రామ సమీపంలో సోమవారం రోజున రెండు ఆటోలు ఢీకొని ఐదుగురికి గాయాలు కాగా మరొక ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది.వివరాలు ఇలా ఉన్నాయి. తానూర్ మండలంలోని జవుల(బి) గ్రామానికి చెందిన పలువురు అంత్యక్రియల కోసం భైంసా మండలంలోని సుంక్లి గ్రామానికి ఆటోలో బయలుదేరారు.దేగాం గ్రామ సమీపంలో రెండు ఆటోలు ఢీకొనడం వల్ల ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన వారిని 108 వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.



## ఎన్నికల ప్రక్రియకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్27,సూర్య మేజర్ న్యూస్:**

సాధారణ ఎన్నికలు-2023లో భాగంగా ఎన్నికల ప్రక్రియకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులు, వయోవృద్ధులను పోలింగ్లో భాగస్వామ్యం చేసేలా అవగాహన కల్పించాలని, పోలింగ్ సమయానికి ముందు 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి సైలెన్స్ పీరియడ్లో పాటించవలసిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి స్ట్రాంగ్ రూమ్కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజవర్గంలో 227, 004- మంచిర్యాల నియోజకవర్గంలో 289 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి భారత



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి ప్యాట్లు కేటాయించి కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2 విడతలలో ఈ.వి.ఎం. యంత్రాలు, అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్, ప్రిసైడింగ్, సహాయ, ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అధికారులు, సిబ్బంది, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు, 80 సం?లు వయస్సు పైబడిన వయోవృద్ధులకు హోమ్ ఓటింగ్, అత్యవసర సేవలు అందిస్తున్న వివిధ శాఖలు, ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించబడి విధులు నిర్వహిస్తున్న వారు, భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన పోలింగ్ అథారిటీ పాస్లు పొందనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్కు 48 గం?ల వ్యవధి కాలంలో వైన్షాపులు, రాజకీయ పార్టీల ప్రచారాల నిషేధం, ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాల నియంత్రణపై ఎన్నికల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి పట్టిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ల కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతోసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 003- బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, 004 -మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.